ఆంధ్రభూమి
బహుముఖ వార్తా సంపుటి
ఆదివారం 26-12-1971

అనామకుని సాహసయాత్ర

గ్రోక గడియారం తొమ్మిది గంటలు కొట్టింది మూర్తి హడావుడిగా నరికి కెటు నడ్డుకొని దూసుకే తాళంవేసి రోడ్డు కేసి నడిచాడు బస్‌స్టాప్‌లో ఎదురుచూస్తున్న 'పీ'లో ఎక్కాడు బస్సు నిండా జనం కిక్కిరిసి ఉన్నారు మూర్తి ఆలోచనలాగ. ఎలాగోటోటులేసుకొని నిలబడ్డాడు, బస్సు ఓ చోట ఆగింది మూర్తి బస్సుదిగి ఫ్యాక్టరీలో నలుగురున్న సరిపెట్టుకునడుకుంటూ రోడ్డుదాటి ఆఫీసులో అడుగుపెట్టాడు అతనిలో ఎటువంటిసంకోచమూ భయమూలేదు తాను ఇంటర్వ్యూకి వచ్చానన్న కంగారు అతనిలో గోచరించడంలేదు

మూర్తి వెయిటింగ్ రూంలో కూర్చున్నాడు. చుట్టూ అనేకమంది వ్యాపిటి బ్యాగ్స్ నడుకుంటూ లేడీస్, నెక్‌టైలు నడుకుంటూ జెంట్స్ ఆలోచనలో మునిగి ఉన్నారు ఒరగతోయెఇంటర్వ్యూను తలచుకుంటూ

వెయిటింగ్ రూమ్‌ముందు ఆగిన స్కూటర్‌దిగి హాలో ప్రవేశించాడు నిత్యానందం. మూర్తినిచూసి చిరునవ్వునవ్వి అతని పక్కన కూర్చున్నాడు.

'ఏరా మూర్తి బావున్నావా?' అన్నాడు నిత్యానందం.

"ఆ".

'ఏవిటిలా వచ్చావు? ను వ్యు కూడ ఇంటర్వ్యూకేనా?"

మూర్తి వన్న.

'అవునా? ఏదోఒక ఉద్యోగం చెయ్యాలిగా' గోల్డ్‌ఫ్లాక్ వెలిగించాడు.

'నీకేమీటోయ్ ఉద్యోగం చెయ్యాల్సిన అర్మ లబ్రాదికారి కొడుకువి ఆ అన్నట్లు నీ బియస్సీ కంపీట్ అయ్యిందా?

'ఆ, అమాట అడక్కోయ్ మూర్తి, ఈ ఏడు మళ్ళీ రాయాలనుకుంటున్నా' నిర్లక్ష్యంగా అంటూ సిగరెట్ ఆపర్ చేశాడు మూర్తికి నిత్యానందం.

'నో థాంక్స్'

నిత్యానందం హాలంతా ఒకసారి కలియ కూశాడు తరువాత కూలింగ్ గ్లాసెస్ సుదుబిమీదికి జరుపుకుంటూ మూర్తి వైపుకి వంగి. 'అదేవిటోమూర్తి ఇదిసరకెక్కువో ఉద్యోగం చేస్తున్నావని విన్నానే వారికక్కడికి రావడానికిక్కారణం'.....అర్థోక్తిలో ఆగాడు

"ఏవరు చెప్పారు నీకు? పరీక్ష పాసయిన మూడేళ్ళనుంచీ ఖాళీకి బలవం కట్టుకుని తిరుగుతున్నాను. ఎక్కడా దొరకలేదు"

నిట్టూర్చాడు మూర్తి.

"ఆశ్చర్యంగాఉంది మూర్తి. వస్టోవాన్‌లో పాసయిన నీకు ఇంకా ఎక్కడా ఉద్యోగం దొరకలేదంటే..... సానుభూతి చూపించాడు నిత్యానందం.

ఇంతలో అధికారి ఒక్కొక్కరి పేరే పిల్వ సాగాడు అందరూ భయంతోవీటుకు దిటుకుమని చూస్తున్నారు గదిలోకెళ్ళేదు నిముషాల్లో తిరిగొస్తున్నారు వచ్చిన తరువాత తుడుచుకుంటూ.

మిగిలినవారంతా 'ఏమడుగుతారో' అని ఆందోళన పడుతున్నారు.

'ఇ నిత్యానందం!'

నిత్యానందం కూలింగ్ గాగెస్ తీసి జేబులో పెట్టుకొని టి సర్దుకొని లోపల కెళ్ళాడు అయిదు నిముషాల తరువాత

మూర్తి వెయిట్ గోరూమ్‌లో కూర్చున్నాడు. చుట్టూ అనేకమంది వ్యాపిటి బ్యాగ్స్ నడుకుంటూ లేడీస్, నెక్‌టైలు నడుకుంటూ జెంట్స్ ఆలోచనలో మునిగి ఉన్నారు ఒరగతోయెఇంటర్వ్యూను తలచుకుంటూ

పార్వంది సరోజ

సిగిరెట్ పీలుస్తూ బయటికొచ్చాడు ముందుగా చదునవ్వుతో

మూర్తి ఏమేమ అడుగుతున్నారు? అని అడగలేదు అతనికది మామూలే. ఇప్పటికే మూడేళ్ళనుంచీ ముప్పై ఇంటర్వ్యూలకైనా వెళ్ళుంటాడు మూడువేల అప్లికేషన్లు పెట్టి మూడువందల పరీక్షలు రాసుంటాడు

అతనికది అనుభవమైపోయింది

ఉద్యోగం లేకపోయినా ఈ కార్యక్రమాలే అతనికెక్కువై పోయాయి.

మొదటిసారి ఇంటర్వ్యూలోఉన్న జంకు బిడియం పోయి, నిండుదనం నిదానత్వం చోటుచేసుకున్నాయతనిలో

మూర్తి నేను వెళ్ళన్నాడోయ్ 'బెస్ట్ ఆఫ్ లక్ నిత్యానందం వెళ్ళిపోయాడు తన స్కూటరు మీద ప్యాంటు జేబు.

'మిస్ వనజ'

లేడీస్ రోలో కూర్చున్న వనజ మూర్తి వైపు చిరునవ్వుతోచూసి వెళ్ళింది వనజ మూర్తి వాళ్ళ ఇంటి ఓనర్ కూతురు ఆమె మూడుకిలోలు రెండేళ్ళు జూనియర్. ప్రస్తుత తనుకూడ బియస్సీహాస్టల్ ఈ ఉద్యోగానికి వచ్చింది. తాను ఆమెకంటే ముందే పాసయినా ఆమెతోపాటుమళ్ళీ ఈ ఇంటర్వ్యూకి రావాల్సి వచ్చింది 'విధివాత మరి' గోణుక్కున్నాడు మూర్తి.

'వనజ' చిదునవ్వుతో బయటికొచ్చింది డాక్యుమెంట్స్ వానిటి బ్యాగ్‌లో తుక్కుకుంటూ.

'మిస్టర్ మూర్తి' అధికారి కంఠధ్వని వినిపించింది.

'నరివిక్టట్సు' తీసికొనిలేదాడు మూర్తి.

'ఒక్కనాడు ఒక్క బిస్కెట్ ముక్క కొనిచ్చి పాపాన పోలేదు'

ఇత్యాదులు గుండెను కోస్తున్నా హృదయాన్ని దిటవు చేసికొనిఎన్నాళ్ళగడిపాడా సరకటూపలే'

తను మాత్రం సంపాదించ కూడదను కుంటున్నాడా? తనకెక్కడా ఉద్యోగం దొరక్కపోవడం తన తప్పా?

అన్నయ్య మాత్రం ఏంచేస్తాడు? అతనికేదీ చిన్న ఉద్యోగమే ఇంతవర కెక్కడా చదివించనందుకు ఎంతో కృతజ్ఞత కలిగి ఉండాలి

ఈ ఉద్యోగంవచ్చే బావుణ్ణు.

ఉద్యోగంలో చేరిన తరువాత నన్ను మళ్ళీ ఇంటికి రమ్మంటుంటేమో వదిన రమ్మనకపోయినా తనే వెళ్ళాలి

మొదటి నెల జీతం అందుకోగానే అందరికీ కొత్త బట్టలు కొని వెళ్ళాలి ఇచ్చి రావాలి

ఆలోచిస్తుంటూమూర్తి ఆఫీసుముందుకు వచ్చాడు ఆఫీసులో చాలామంది తిని వంచుకొని బయటకు వస్తున్నారు. ఆందోళనతో ఆత్రుతతోలోనికి వెళ్ళాడు. చాలామంది కనిపించారు మూర్తి

మూర్తికూడా ఉత్సాహంగా బోర్డువైపునకు నడిచాడు

అతనికి గుండె ఝల్లుమంటుంటోంది

'జీవితంలో తనకిదే ఆఖరి ప్రయత్నం' ఇదివరకక్కడపోతే....: "విధిగతిన మూర్తి ఇంకఆలోచించదల్చుకోలేదు.

గబగబా గుండెను తోస్తుకుంటూ చూశాడు

లైనుగా ఒక్కొక్కరిపేరే చూశాడు

నగరంగా తప్పు సారిచూశాడు

ఊపిరు తనపేరుకనుపించలేదు

'ఇ నిత్యానందం'

ఎగిరి గంతేశాడు మూర్తి

'నిత్యానందం' సెలక్ట్ అయ్యాడు

నిత్యానందం సెలక్టయితే ఇక తనపేరు తప్పకుండా ఉండితీరాలి తప్పదు

"మిస్ వనజ" సంతోషంతో అక్కడికిక్కిరయ్యారు మూర్తి

ఆ తరువాత అన్నిపేరూ చదివారు

(మిగతా 4వ పేజీలో)

యుద్ధకాలంలో రైతులబాధ్యత

ప్రాకిస్తానితో యుద్ధం జరుగవలసిరావటం చేత దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడ్డాయి ఈ అత్యవసర పరిస్థితులలో యుద్ధరంగం పనుకనున్న మన సైనికులకు అహోరాత్రాలూ శ్రమించి ఆహార ధాన్యోత్పత్తి అధికం చేయవలసిన బాధ్యతవుంది భారతదేశము బంగ్లాదేశ్ పక్షాలకు ఆహారధాన్యాలు సరఫరా చేయవలసిన పరిస్థితులేర్పడ్డాయి పైగా ఇది వర్షాకాలం కాదు అనావృష్టి ఏర్పడుతుంటే వరిపంటలు పండుతే అవకాశంలేదు, పేనవిలోటూడ సాగు నీటిని సరఫరా చేయగల వాగునీటి ప్రాజెక్టులున్న ప్రాంతాలనే ఏజీలోకూడ పంటలు పండించే అవకాశాలుంటాయి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో పత్యేకపరిస్థితులున్నాయి దేశం అంతటిలో వరిపంట రబీసీజన్‌లోపండించగలిగిన భూములో కాదావు మూడవ వంతు మనరాష్ట్రంలోవున్నాయి. అదేవిధంగా యీ అత్యవసర పరిస్థితులలో యీ ఎనిమిదు లంతటిలో పైరుపేసి మనం దేశం పాడించవలసిన అధికోత్పత్తి కార్యక్రమాలలోపాలు పంచుకోవలసిన బాధ్యత మనమీదవుంది దేశం కష్ట నష్టాలను ఎదుర్కొంటున్న దనిలో ఇంతటి మహత్తర బాధ్యతనునిర్వహించే అవకాశం లభించటం ఆంధ్ర రైతాంగానికిసంతోషించగ గర్వకారణం.

ఈ మహత్తర బాధ్యతను మనం ఎలా నిర్వహించగలం మన దేశపు కీర్తి ఎలా నిలబెట్టగలం అనేదీ పరిపాలనలోపడిన ప్రతి పౌరుడూ ఆలోచించవలసిన విషయం

గతంలో ఇదివరకు ఎప్పుడూ ఎరుగని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో 6 కోటి లక్షల పౌరులకు పరిపాలనలోవుంది ఇప్పుడు ఆ రాష్ట్రం అధికోత్పత్తి ఉన్నఅవకాశాలకు తగినట్టు సాధించలేకపోయింది

నేటి అత్యవసర పరిస్థితులు దృష్ట్యా ఈ అవసరాలకు తోడుగావుకుండా దాన్ని పెంచి నడుపుతోంది మార్కెటింగ్ ఇబ్బందులకు రైతుసోదరులకు కాకుండా పుంజుకునే విధంగా పెద్ద ఎత్తున ధాన్యాన్ని పౌర్కుర్ చెయ్యడానికి నిర్ణయించింది అందుచేత రైతు ధాన్య విక్రయానికి ఇబ్బందులతో ఇబ్బందిపడవలసిన అవసరం లేదు

విత్తనాలు ఎరువులు నర్సరీకణ మందులు కొనడానికి గాను రైతుకు రుణం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం 60% లక్షం రూపాయల్ని కేటాయించింది నర్సరీకణలో అన్నిపిచాల రైతులకుతోడ్పడడానికి వ్యవసాయశాఖ వారు సిద్ధంగా వున్నారు అందుచేత బాలా కాలంగ వండనున్న దొంగ సన్నాలు ఎస్.ఎల్ ఒ-18 ఎస్.ఎల్ ఓ-19 హెచ్ ఆర్-18, యం.టి.యు-16 ఎ ఒ టి 27, టి కె ఎం 6 అకాశవరి అల్లూరి, ఇత్యాదిపొడవు వంగడాలను స్వస్తి చెప్పండి అధిక దిగుబడినిచ్చే బి ఆర్ 8, జయ & ఆర్ 20 రకాల పొట్టి వంగడాలను నాటండి

అధిక దిగుబడిలో విత్తనం ఎరువు దొరకక తుందని రైతులు ఆందోళన పడడం సహజం పరిలా ఆందోళన పడవలసినవసరం లేదు దొరకిన బోటులో విత్తనాలు సేకరించి రైతులకు అందజేసే బాధ్యతను రాష్ట్ర వ్యవసాయ శాఖవారు స్వీకరించారు పిలుపునకు లోట నల్లా రైతులకు స్వయం కృషితో యిలా విత్తనాన్ని సేకరించుటకో వారు తమ వద్ద పొట్టి వంగడం ధాన్యం రైతులు దాన్ని మిలలకు వేయకుండా దాని నందడానికి ముందుకు రావాలి విత్తనం అమ్ముదలచిన రైతు లు వ్యవసాయశాఖ వెదరుగారికి గాని మీ జిల్లా వ్యవసాయ అధికారుగారికి గాని వెంటనే తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఇయ ఐ ఆర్ 8, ఐ ఆర్ 20 వంటి ధాన్యాన్ని ఇప్పటికే కొనివున్న మిల్లరు కూడా ఆ ధాన్యాన్ని రావ్రి ప్రయత్నానికి విక్రయించవలసిందిగా సూచిస్తున్నా

రైతులంతా తక్షణం నాట్లకు సిద్ధం కాలేకపోవచ్చు తమ తమ అవసరాలను బట్టి వారు రబీపైరు వేయడానికి సిద్ధం కావచ్చు తక్షణమే డిసెంబరు 20-30 లోగ నారు పోయగలవారు ఐయు బి.ఆర్-8 ఐ ఆర్ 20 వంగడాలను వాడవచ్చు జనవరి మొదటివారంలోగాని నారుపోయలేని వారు తక్కువ విత్తనాన్ని ఎన్నుకోవచ్చు జనవరి 15 వరకు నారుపోయలేని వారు కాచేరిక హంస వంగడాలను ఎన్నుకోవచ్చు. విత్తనం ఎన్నికకు విషయంలో ఇబ్బంది వచ్చినా, వ్యవసాయశాఖ వారు తోడ్పడడానికి సిద్ధంగావుంటారు.

ముదురునాట్లు వేయదలచిన రైతులు ఇప్పటికే పొడవు వంగడాల నారు పోసి వుంది దేశ అవసరాల దృష్ట్యా దాన్ని వదలివేయండి మన దేశరక్షణకే దాన్ని త్యాగం చేయండి. దానికి బదులుపైన చెప్పబడినట్లు వీలుకు తగిన పొట్టి వంగడాన్ని వాడండి. ఈఅత్యవసరపరిస్థితులలో అధికోత్పత్తి కృషి ఒక ఉద్యమంలో సాగాలి రైతులోకానికే కదిలితీరాలను వ్యవసాయశాఖాధికారులూ. పంటాయితీ సమితి యువకులు మిల్లరు కూడా యీ పవిత్ర మంలో పాలుపంచుకోవాలి మన వదాత నౌకా విమానిక దళాలు సమస్యలకృషితో పాడించిన విజయం మరువరాదు.

వ్యవసాయశాఖ డివిజనల్ స్థాయిలో వ్యవసాయాధికారులూ వ్యవసాయవిస్తరణ కారులూ, గ్రామాలకు కదలాలి రైతులు బరీపీలో పొట్టి వంగడాలు వరిందాలో ఎనరు పొడవు వంగడాలు పండించాలో వెంటనే గుర్తించాలి పొడవు వంగడాలు పండించిన రైతులకరదలో పొట్టివంగడాలు పండించడం ప్రయోగ దేవ పరిస్థితులు దృష్ట్యా తమ ధర్మమని వారని ప్రోత్సహించాలి అంతేకాదు ఆ మార్పు తీర్చాలి

ఈ ఉద్యమంలో పంచాయతీ సమితుల నాయకత్వం మహోన్నత పాత్రను నిర్వహించాలని మావిన్నవం రైతులతో సన్నిహిత సంబంధాలున్నవారు పొడవు వంగడాలు పండించే రైతులకు పొట్టివంగడాలు పండించమని ప్రోత్సహించాలి రైతులు ఇబ్బందులను దిపార్టుమెంటుకు తెలియజేసే తక్షణమే తగినసహాయాన్ని అందజేస్తాం. ఈ ఉద్యమంలో రైస్ మిల్లరకు కూడా ముఖ్యపాత్రవుంది అధికదిగుబడిరకాలూకు ధాన్యాన్ని మీద కొనివుంటే వెంటనేతూటిని తురకివేయకండి రైతుల విత్తనావసరాలు తీరేవరకూ నుమారుగ జనవరి 10-20 తేదీలవరకు ఆగండి అవసరమై ఆధికారులు కోరితే ధాన్యాన్ని విత్తనావసరాలకు ఇవ్వడాని విజ్ఞప్తి చేస్తున్నాం

ఈ మహోద్యమంలో పొట్టివంగడాలను పండిస్తున్న రైతులకు ప్రత్యేక బాధ్యత వుంది. తమ అనుభవాన్ని చూచి పక్క రైతులు మిమ్మలను అనుసరించడమానేదం సహజం కనుక తమఅనుభవాన్ని పొడవు వంగడాలు పండించేవారికి తెలియజేయండి ఇదివరకే దేశావసరాల దృష్ట్యా బాగానుపరిచి పొట్టి వంగడాల్ని పండించవలసిన అవసరాల్ని వివరించండి దీనివల్ల పొట్టి వంగడపు ధాన్యం వుంటే వారికి విత్తనంగాఇస్తాం ప్రోత్సహించండి

పొడవువంగడాలను పండించే రైతులకు

(మిగతా 4వ పేజీలో)

చర్చి గంటలు

అని దశంబరు చివరిరోజులు ఎముకల్ని కొరుకుతున్న చలి రాత్రి సమయం వస్తోంది కాపోంది. మరుసటాడు క్రిస్మస్ వస్తుంది ఏసు భగవానుడు పుట్టినరోజు. క్రైస్తవ పండుగానికి పవిత్ర దినం

మిషన్ హాస్పిటల్‌లో మృత్యు శయ్యపై భారంగా శ్వాసపీలుస్తున్నాడొక మధ్య వయస్కుడు త్యాగం. నిస్వార్థం. కరుణ. కార్యదీక్ష. సేవా పరాయణత అతని ముఖంలో వస్తువుగా గోచరిస్తున్నాయి మెదలో పేకుకున్న వెండి శిలువ అతని పక్షనలపై కొచ్చోతి కాంతిలో తళతళా మెరుస్తోంది. మతగురువులు. డాక్టరు నర్సులు అతని ముఖంలోకి అదుర్దాగా చూస్తున్నారు అందరూ అతనివడక చుట్టు మౌనంగా నిల్చుని ఉన్నారు ఆయనకు దీర్ఘాయువును ప్రసాదించమని ఏసు ప్రభువును మనస్సుల్లోనే ప్రార్థిస్తున్నారు

భయంకర నిశ్శబ్దానికి అంతరాయం కలిగినూ చర్చిగంటలు మోగడం ప్రారంభించాయి. మిషన్ కాంపౌండు అవరణ "ఖంగ ఖంగ"మనే శబ్దంతో మార్మోగింది పెద్దగా శబ్దం తరిగాడు ఆర్చి బిషప్ జాన్ డేవిడ్. అతని పెదాలపై మందహాసం చిందులాడింది

"మేరీ! క్రిస్మస్ శుభాలు ప్రారంభమైనట్టేకదూ..."రొమ్ముగూడిన స్వరంతో అడిగాడు బిషప్ మేరీవంకచూస్తూ

ప్రక్కన నిల్చున్న నర్సు మేరీ రిస్తు తాచి చూసుకుంది బిషప్‌వంక చూస్తూ లోను అన్నట్టు తల వంకించింది

నిర్వికారంగా మందహాసం చేశాడుఆర్చి బిషప్

"మేరీ...నీకు క్రిస్మస్ శుభాకాంక్షలను అందజేయడానికే మూడు రోజులుగా మృత్యుదేవతతో పోరాడుతూ ప్రాణాలను బిగపట్టుకున్నాను నిండు చూలాల మనిషి వైనా ఆఖరు మడియలో నీవు నాకు చేసిన సేవను నా అంతరాత్మ ఎన్నటికీ మరచిపోలేదు ఈ జన్మలో నీ ఋణం తీర్చుకోలేక పోతున్నాను. ఏసుప్రభువు నన్ను మన్నించి నీకు మేలుచేయగాక...ఆఖరు మాటల్ని వింతో బరువుగా. మరింతో భారంగా ముగిశాడు జాన్ డేవిడ్ మనసులో దేవుణ్ణి ధ్యానిస్తూ మెలగా కెయ్యేతి పేరిని దీవించాడు. మేరీ దీనంగా అతని ముఖంలోకి చూస్తోంది బిషప్ తన పక్షనులంపైన కదులుతున్న 'శిలువను ఎతి కళ్ళకు అదుకున్నాడు దీర్ఘంగా శ్వాస పీలుస్తూ తృప్తిగా కళ్ళు మూసుకున్నాడు అతని పనుకొలుకులోంచి రెండు వేడి కన్నీటి బిందువులు లెక్కలేని తారాయి తలదగ్గర వెలుగుతున్న కొవ్వొత్తిగుమ్మన ఆరిపోయింది ఆర్చి బిషప్ డేవిడ్ జాన్ ఆత్మజ్యోతి అనంతవాయువులో కలిసి పోయింది.

మేరీ అతని ముఖంమీద తెల్లటి దుప్పటి కప్పేసింది ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించమని అందరూ రెండుక్షణాల పాటు దైవ ప్రార్థనలు చేశారు

తెల్లవారగానే క్రైస్తవ జనం వేల సంఖ్యలో మిషన్ కాంపౌండులో గుమిగూడారు ఆర్చి బిషప్ డేవిడ్ జాన్ అంతిమ దర్శనం చేసుకున్నారు అతని భౌతిక దేహం చర్చియాలులోని సిమెంటి తొట్టిలోచేరుతోంది. ఖననం మొదలైనప్పుడు మరి జాన్ సమయానికి చర్చి గంటలు మారు మోగుతున్న ఆ గంటల శబ్దంలో మిషన్ హాస్పిటల్ పరిసరాలు ఒక పవిత్ర గుడి రోదన ప్రతిధ్వనించింది ఆ తరువాతికి మేరీ ప్రసవించి మగబిడ్డనున్నట్టు మరుక్షణం ఆమె తన లోకానికి వ్యాపించింది

షమ్మీ కుమార్

ఆర్చి బిషప్ సేవకై మరో లోకానికి తరలిపోయింది ఆ పనికిందుకు అనుమతి ఆదరణ మాత్రమే నంపాదించింది.

సాయంకాలానికి మేరీ శవాన్ని వసుతి వార్డునుంచి తరలించేముందు. ఆమె తల గడ్డకింద రెండు ఉత్తరాలు కన్పించాయి ఒక ఉత్తరం మేరీ స్వంత దస్తూరితోఉంది నా పేరుకు జాన్ డేవిడ్ అని పేరుపెట్టింది అని మాత్రమే ఆ ఉత్తరంలో వ్రాసివుంది. రెండో ఉత్తరం ఆర్చిబిషప్ జాన్ డేవిడ్, మేరీకి వ్రాసింది...మేరీ! మనిషిగా జీవించడం నేర్పిన నీకు నేను ఎంతో ఋణపడివున్నాను ఆ నాడు నీవు నాతో చెప్పిన ఒప్పుకునిందంటే ఈ నాడు నేను భగవంతునికి ఇంత సన్నిహితుణ్ణి అయ్యేవాణ్ణి కాదు. మతం గర్వ భగవంతుడు... ఇనేవీ నాకు పట్టని రోజులో నిన్ను ప్రేమించాను మనసారా ప్రేమించానని నీకూ తెలుసు నీవుకూడా నన్ను అంతగానే ప్రేమించానని నమ్మాను నీకానికి నీవు నన్ను ప్రేమించావు నేను ప్రేమించిన దానికంటే ఎన్నో రెట్లు నీవు నన్ను ప్రేమించావు. ఆ విషయం చర్చిలో దేవుని ఎదుట బహిరంగంగా చేసి చెప్పావు. ప్రేమకు వరమావధి "పెళ్ళి అని అప్పట్లో నేను భావించాను కాని ప్రేమయొక్క నిర్వచనాన్ని నీవు అనాడే తెలుసుకున్నావు. నా పైన నీకుగల ప్రేమ పైపాపకమైనది కాదనీ ఆత్మప్రేమలో కేవలం దైవత్వం మాత్రమే ఉందని నన్ను నమ్మించావు అయినా నీపైన పెంచుకున్న మమకారం చంపుకోలేకపోయాను ఎప్పుడో ఒకప్పుడు నీ మనసు మారకపోతుందా అనే ఆశతో నిన్ను అందిపట్టుకుని తిరిగాను. మన స్నేహం అన్యోన్యత పరమాదానికి దారి తీస్తుందనిగమనించినసమయంలో దూరంచెయ్యడానికి ప్రయత్నించావు ఆ ప్రయత్నంలో నీవు ఒక నికలాంగుడైన సోల్జర్‌ని పెళ్ళి చేసుకున్నావు ఆ పెళ్ళి నీవు ఇష్టపూర్వకంగా చేసుకోలేదని నాకు తెలుసు అయినా పరాయివాడి సొత్తువైన నీవు ఆశలూ హక్కులు వదులుకున్నాను కనీసం నిన్ను చూసి ఆనందించాలనే ఆశాక్షతో ప్రతి ఆదివారం తప్పనిసరిగా చర్చికి రావడం ప్రారంభించాను అంతకుపూర్వం నంవత్సరాలకొకసారైనా చర్చిముఖం చూసి ఎరుగని నాకు, నీ పుణ్యమాఅంటూ చర్చికి రావడం ఆ విధంగా అలవడింది చర్చిలో నాకు దైవత్వం స్ఫురించేదికాదు నీలో నీ నిస్వార్థ ప్రేమలో నేను దైవత్వాన్ని చూసి తన్మయత్వం పొందేవాణ్ణి. దైవత్వంలోని కమనీయతను నీ వల్ల చూడగల్గాను రానురాను కోర్కెలు, ఆశలు నాకు సమస్కరించాయి వానిని అధిగమించి వైరాగ్యాన్ని అలవరచుకున్నాను శేష జీవితాన్ని దైవచింతనంలో గడపాలనే దృఢనంకల్పంతో ఊరువిడిచి వెళ్ళిపోయాను. మతగురువుల సాహచర్యంలో దేశదేశాలు తిరిగి పాతికేళ్ళ తరువాతర్వాత బిషప్‌గా మళ్ళీ ఇక్కడికు వచ్చాను నీవు నా మిషను హాస్పిటల్‌లో నర్సుగా చేరి సమర్థమైన మానవ సేవ చేస్తున్నానని తెలుసుకున్నప్పుడు నేను ఎంతో సంతోషించాను అర్థికంగా నీకు ఉద్యోగం చేసే అవసరం ఎంతమాత్రం లేకున్నా రోగ పీడితులకు నీవు సేవ చేస్తున్నందుకు నిన్ను ఇప్పటికీ గాని పూర్తిగా అర్థం చేసుకోలేదు నీకానికి నీసేవా పరాయణతముందు నా బిషప్‌పదవి దిగదుడుపువంటిది మా ఇంటి నీ లాంటి వారే దేవుడికి నన్నిహితులు నీజీవితం ధన్యమైంది నీ ప్రేమకు పాత్రుణ్ణి కావడంవల్లనే నా జీవితం ధన్యమైంది అరి బిషప్‌గావచ్చిన నన్ను నీవు పోల్చుకోలేదు నేనూ ఆ విషయం బహిర్గతం చెయ్యదలచుకోలేదు నిండు చూలాలి వైనా అఖరు క్షణాల్లో ఆ హా రాత్రి నీవు నాటుపడిన నేను అపారమైనది మరగుదువుగా నీవు నా వల్ల చూసిన గౌరవం, తోటి మానవునిగా తనిలబడిన ఆదరాభిమానాలు ఉపాధ్యాయత పరదవానివి నేను తిన్న ముద్దాశ నీకు ఉత్తరం నా మృత్యుశయ్యపై కన్పిస్తుంది మేరీ నాదొక్కటే చివరికోరిక తప్పకుండా తీరుస్తానని అనుకొను. నీకు పుట్టబోయే బిడ్డకు నా పేరు పెట్టి నన్ను నీ బిడ్డగా ఎంచుకో అని అని వ్రాసివుంది ఆ ఉత్తరంలో

చర్చి గంటలు మోగుతుండగా ఆర్చి బిషప్ జాన్ డేవిడ్ గోరీ ప్రక్కనే మరో ఖననం చెయ్యబడింది.

కుటుంబము అంతటికి
ఫోస్‌ఫోమిన్®
మళ్ల ఆరోగ్యము కలుగును
ఫోస్‌ఫోమిన్
ఏ కాంప్లెక్స్ విటమిన్లు
మరియు మల్టివిటమిన్
గ్లిసరోఫాస్ఫేట్లు గలది
● శక్తిని పెంపొందించును
● ఆకలిని అధికము చేయును
● నరాల శక్తిని హెచ్చించును
● శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును.
బాన్‌ఫోమిన్... ఆరునెలవ్వని పండ్ల పసిబిడ్డల నిమిత్తమే టానిక్
SARABHAI CHEMICALS
Shilpi-HPMA-29/71 Tel.

గొంతుక బాధ?
సైఫాయిడ్ నివారించండి
క్రొత్తదిగా! పల్లెప్పుడు తాజాగా వుంచే ప్యాక్
సైఫాయిడ్స్ మీ గొంతు బాధను తొలగించి ఉపశమనం కల్గిస్తాయి. మీ నోటిని తాజాపరుస్తాయి.
మీ గొంతుకకు సైఫాయిడ్స్ అవసరం
మీ ప్యాక్ నేడే కొనండి
సర్కోస్ లిమిటెడ్